క్లుప్తంగా

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న తహసీల్దారు కృష్ణారావు

నల్లజర్ల: మే నెలలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించాలని తహసీల్దారు కృష్ణారావు కోరారు. దూబచర్లలో గురువారం ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సంఘమిత్రా స్కూలు విద్యార్థులు ఆట, పాటల ద్వారా ఓటు ఆవశ్యకతను వివరించారు. ఎంపీడీఓ నరేష్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి.రత్నం, సంఘమిత్రా స్కూలు డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జగ్జీవన్‌రామ్ జయంతి

కొవ్వూరు: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పట్టణంలోఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలంతా హాజరు కావాలని ఆయన కోరారు.

అడపా సోదరులకు మాతృవియోగం

నిడదవోలు: వైఎస్సార్ సీపీ పట్టణ నాయకులు అడపా ఏడుకొండలు, అడపా రాజు సోదరుల మాతృమూర్తి అడపా సత్యవతి(86)బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు బసివిరెడ్డిపేటలో ఉన్న వారి స్వగృహానికి వెళ్లి సత్యవతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, గంగుల గోపియాదవ్, మేడపాటి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలివెన్నులో వైద్య శిబిరం

ఉండ్రాజవరం : వేలివెన్ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేలివెన్ను గ్రామంలో పెద్ద కాలువ వద్ద అయ్యప్ప స్వామి మండపంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఈ క్యాంపులో షుగర్, దంతాలకు (పళ్లు) సంబంధించిన డాక్టర్లు సేవలు అందిస్తారన్నారు.

విజయవంతంగా పింఛన్ల పంపిణీ

- గ్రామ సచివాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు
- 95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

దేవరపల్లి: పింఛన్ల పంపిణీ కార్యక్రమం గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో విజయవంతంగా జరిగింది. రెండో రోజు గురువారం గ్రామ సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ చేశారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పింఛన్లు అందజేశారు. ఇప్పటి వరకూ 95 శాతం పూర్తయింది. పింఛన్ల కోసం వచ్చిన వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా గ్రామ సచివాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టెంట్లు వేసి కుర్చీలు, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు. ఒక్కొక్క గ్రామ సచివాలయం వద్ద ఎనిమిది నుంచి పది కౌంటర్లు ఏర్పాటు చేసి పింఛన్లు అందజేశారు. గురువారం నాటికి నాలుగు మండలాల్లో 95 శాతం పింఛన్ల పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో 44627 పింఛన్లు ఉండగా సుమారు 42523 మందికి అందజేసినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన వారికి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేస్తామని, ఈ నెల 6వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు.

కల్యాణం..కమనీయం..



స్వామివార్లకు పంచాహిక దివ్య కల్యాణాన్ని జరిపిస్తున్న వేద పండితులు

నిడదవోలు: పట్టణంలోని సోమేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం బాలా త్రిపుర సుందరి సమేత సోమేశ్వరస్వామివార్ల దివ్య కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పట్టణ నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కడియం: బోర్డర్ చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. కడియం మండలం పొట్టిలంక వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు. అలాగే పలు వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు. ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గంజాయి, సారా, అక్రమ మద్యం, నగదు, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు. వాహన డ్రైవర్లు, యజమానులతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని, ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్పీ వెంట ఇన్‌స్పెక్టర్ బి.తులసీధర్, సిబ్బంది ఉన్నారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి

- ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి తానేటి వనిత
- అనంతపల్లిలో ఇంటింటా ప్రచారం



అనంతపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న హోంమంత్రి తానేటి వనిత

నల్లజర్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే పేదల స్థితిగతులలో మార్పు వచ్చిందని, ఆయన చేసిన కృషి ఎనలేనిదని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. గురువారం అనంతపల్లిలో మంత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బంక జయలక్ష్మి అప్పారావు, ఉపసర్పంచ్ కలంసత్యనారాయణ, ఎంపీటీసీ యడ్లపల్లి మార్త, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తి మురళీకృష్ణ, గ్రామకమిటీ అధ్యక్షుడు జాదుల దుర్గారావు ఆధ్వర్యంలో ఈ ప్రచారం జరిగింది. తొలుత వినాయకుని గుడిలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంస్కరణలు దేశానికే దిక్సూచిగా నిలచాయన్నారు. జగనన్న సంస్కరణలతోనే పేద, మధ్యతరగతి వ్యక్తుల జీవితాలలో వెలుగులు నింపాయన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, కారుమంచి రమేష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆచంట అనసూయ, ఎంపీటీసీలు వామిశెట్టి పావనీకుమారి, పాపా నాగేశ్వరావు, చిడిపి చింతయ్య, నాయకులు వలిరెడ్డి అర్జున్, బళ్ళనాని, వీరమళ్ళ వెంకటేశ్వరావు, చెల్లూరి శ్రీనివాస్, ములగాల గోపి, యజ్జవరపు లక్ష్మి, కొయ్యాన సత్యనారాయణ, కానుబోయిన గంగాధరరావు, కొమ్మెర నాగమల్లి కార్జునరావు, చిక్కాల నాగేశ్వరావు, ముప్పిడి వెంకటరత్నం, బైరెడ్డి శ్రీనివాస్, జాలాధి రవి, మద్దిపాటి ప్రసాద్, ముత్తిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- తాళ్లపూడిలో ప్రచారం



తాళ్లపూడిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు

తాళ్లపూడి: అన్ని వర్గాల వ్యాపారులు, ప్రజలకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, వ్యాపారులు తమ మద్దతు ముఖ్యమంత్రి జగన్‌కు తెలియజేయాలని కొవ్వూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మండల కేంద్రం తాళ్లపూడిలో గురువారం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో తలారి వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.రాజీవ్‌కృష్ణ, గోవూరు రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు సింహాద్రి జనార్దనరావులతో కలిసి ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల ద్వారా అందజేసిన లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక బజార్ సెంటర్‌లో షాపుల వద్దకు వెళ్లి వ్యాపారులను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేసిన దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అని అటువంటి నాయకుడు రాష్ట్రానికి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, మండల రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గోకవరపు సూరిబాబు, నాయకులు నక్కా చిట్టి బాబు, గూడా విజయరాజు, కోదాటి కనకయ్య, కుంటముక్కల కేశవనారాయణ, సిద్ధంశెట్టి కృష్ణ, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, మైగాపుల ఆంజనేయులు, వంబోలు పోశిబాబు, నామా ప్రకాశం, నిమిరెడ్డి శ్రీను, యాళ్ల బాబురావు, కంకిపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి



నడుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు
- కానూరు అగ్రహారం, నడుపల్లిలో ఎన్నికల ప్రచారం

పెరవలి: నిడదవోలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి ఓట్లు అడిగేందుకు వస్తున్నామని, సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు కోరారు. పెరవలి మండలంలోని కానూరు అగ్రహారం, నడుపల్లి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, సర్పంచులు దాసం వెంకన్న, బీరా సత్యవేణిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు దాసం బుజ్జి, తోట సురేష్, వెంకటరమణ, అన్నంరెడ్డి రవీంద్రనాథ్ చౌదరి, సొసైటీ అధ్యక్షుడు కరుటూరి భాస్కరరావు, వివిధ సర్పంచులు, గ్రామాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పదవి అనుభవిస్తూ పార్టీ ఫిరాయింపు సరికాదు

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ
- ఎంపీపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్
- ఎన్నికల కోడ్ కారణంగా ఇళ్ల స్థలాలకు సొమ్ము చెల్లింపునకు బ్రేక్
- వాడపల్లి అభివృద్ధికి రూ.కోటికి పైగా నిధులు వెచ్చించాం
- లబ్ధిదారులు భయపడాల్సిన అవసరం లేదని ప్రకటన



తాళ్లపూడి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు/తాళ్లపూడి: ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ(నారాయుడు) పదవిని అనుభవిస్తూ వైఎస్సార్ సీపీని వీడి టీడీపీలో చేరడానికి కారణం ఏమిటో ప్రజలకు స్పష్టం చేయాలని నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్.రాజీవ్‌కృష్ణ డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ సింబల్‌పై గెలుపొంది వేరొక పార్టీకి వెళ్లినప్పుడు పార్టీకి, ఎంపీపీ పదవికీ రాజీనామా చేసి వెళ్లాలని సూచించారు. ఎంపీపీ పదవికి ఎంత పోటీ వచ్చినప్పటికీ తాను పార్టీ అధిష్టానాన్ని ఒప్పించి నారాయుడుకి పదవి ఇప్పించామన్నారు. వాడపల్లి గ్రామంలో రూ.కోటికి పైగా నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.15లక్షలు సీఎస్ఆర్ నిధులు కేటాయించామన్నారు. వాడపల్లి గ్రామస్తులకు ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఇళ్ల స్థలాలు సేకరణకు ప్రభుత్వం అనుమతిచ్చిందని, స్థల సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. కేవలం ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల కావాల్సిన సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియకు బ్రేక్ పడినట్టు రాజీవ్ కృష్ణ స్పష్టం చేశారు. కేవలం ఇళ్ల స్థలాలను సాకుగా చూపించి పార్టీ ఫిరాయించడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత ఉన్న ప్రతి పేదవాడి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల స్థలాలు అందిస్తున్నారని అన్నారు. వాడపల్లిలో అర్హులైన గ్రామస్తులందరికీ ఇళ్ల స్థలాలు కచ్చితంగా ఇప్పిస్తామన్నారు. ఏ ఒక్కరూ అధైర్య పడనవసరం లేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు మాట్లాడుతూ ఎంపీపీగా నారాయుడుకి పార్టీ సముచిత స్థానం కల్పించిందన్నారు. వాడపల్లి, మద్దూరు, మద్దూరులంక, సీతంపేట గ్రామస్తులకు ఇళ్ల స్థలాల విషయంపై తాను కొత్తగా వచ్చినప్పటికీ తన దృష్టికి వచ్చిన వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఇళ్ల స్థలాల సేకరణ అంశాన్ని తాను అసెంబ్లీలో సైతం మాట్లాడానని అన్నారు. వాస్తవం ఇలా ఉంటే ఎంపీపీ ఇళ్ల స్థలాలు కేటాయించలేదని పార్టీ మారినట్లు ప్రకటించడం హాస్యస్పదంగా ఉందన్నారు. కచ్చితంగా వాడపల్లి వాసులందరికి స్థానికం గా ఇళ్ల స్థాలాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ప్రకటించారు. వైఎస్సార్ సీపీలో గెలుపొంది టీడీపీలో చేరడం దురదృష్టకరం అన్నారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, కుంటముక్కల కేశవ నారాయణ, ఉప్పులూరి సూరిబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, వంబోలు పోసిబాబు, ఏలూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతివ్వండి



పెండ్యాలలో ప్రచారం చేస్తున్న వరుణ్‌సాయి, పార్టీ శ్రేణులు

నిడదవోలు రూరల్: అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేసి పేదలకు మంచి చేసిన ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు తనయుడు వరుణ్ సాయి కోరారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్, జి.శ్రీనివాస్‌నాయుడికి మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతూ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారింకి అన్నవరం, ఉపసర్పంచ్ బైర్రాజు సత్యరాజు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు ఉప్పులూరి రామకృష్ణాంజనేయులు, నాయకులు నాయుడు సత్యనారాయణ, పేరిచర్ల నాగరాజు, సురేష్, వెలుదుర్తి భాస్కరరావు, కృష్ణ, బీరా నాని, ఊబా శ్రీను, అరిగెల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవాలి

నిడదవోలు: వేసవి ఎండల నేపథ్యంలో పరిశ్రమల్లో పని చేసే కార్మికులు, వలస కార్మికుల రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కొవ్వూరు సహాయక కార్మిక కమిషనర్ సీహెచ్ ఆలోచన, నిడదవోలు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.శాంతిరాజు సూచించారు. ఈ సందర్భంగా నిడదవోలు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.శాంతిరాజు మాట్లాడుతూ వివిధ పరిశ్రమలు, సంస్థలు కర్మాగారాలు, వర్క్ షాపుల్లో పని చేసే కార్మికులపై ఎండ తీవ్రత, ప్రతికూల ప్రభావం పడకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. కష్టతరమైన పనులు చేసే కార్మికుల పని వేళలు రీ షెడ్యూల్ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్మికులను పనికి దూరంగా ఉంచాలని, ఎండ తీవ్రత తక్కువగా ఉన్న సమయంలో వారు పని చేసేలా పని గంటలను మార్పు చేయాలని సూచించారు. పని చేసే ప్రదేశంలో నీడ ఉండేలా చూడడంతో పాటు కార్మికులకు అవసరమైన చల్లని సురక్షిత తాగునీరు, అత్యవసర ఔషధాలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన స్పష్టం చేశారు.

సంక్షేమ ప్రభుత్వానికి చేదోడుగా ఉందాం

ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ



పట్టణంలో అభివృద్ధిని వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ, పార్టీ శ్రేణులు

నిడదవోలు: సంక్షేమ ప్రభుత్వానికి చేదోడుగా ఉందామని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలోని 28 వార్డులో గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ గత ఐదేళ్ళలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసి మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి జి శ్రీనివాస్‌నాయుడు, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ముంగండి కృపానందం, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగడ బాలరాజు, కౌన్సిలర్లు ఆకుల ముకుందరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, పువ్వల రతీదేవి, ఆరుగొళ్ళు వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గంగుల గోపి యాదవ్, తోలేటి కోటేశ్వరరావు, బిర్రె రామకృష్ణ, ఆలమూరు రాజా, విప్పరి శెట్టి వెంకటేశ్వరరావు, విల్లూరి వెంకటేశ్వరరావు, చాగంటి సూరి కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు



మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు



గోపాలపురం ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

నిడదవోలు: టీడీపీ, జనసేన పార్టీల నేతల వేధింపులు తట్టుకోలేక పట్టణంలో గురువారం 14 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ టి.రాంభూపాల్‌రెడ్డికి రాజీనామాలను అందించారు. వీటిని మున్సిపల్ కమిషనర్ ఆమోదించారు. గతంలో 13 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజీనామ చేసిన వలంటీర్లు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లుగా కుల, మతాలు, పార్టీలు, వర్గాలు చూడకుండా నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేశామని, కానీ టీడీపీ, జనసేన నాయకులు హీనంగా మాట్లాడుతున్నారన్నారు. రాజీనామాలు చేసిన వారిలో కొండేటి సునీతదేవి, షేక్ రుబీనా, ఎ.భ్రమరాంబిక, గుమ్మడి బాబి, తిర్రె తనూజ, తిర్రె రాజీతేజ, అన్నాబత్తుల దుర్గ గాయత్రి, మాదే ప్రవీన్‌కుమార్, పిట్టా కనకమహాలక్ష్మి, కోడి వనితారాణి, సేనాబత్తుల అనంతలక్ష్మి, మల్లిపాముల అమృత, దాసిన హిమబిందు, అడబాల కావ్య ఉన్నారు.

27 మంది రాజీనామా

గోపాలపురం : ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, మా మనోభావాలు దెబ్బతీసినందుకు నిరసనగా మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నట్టు వలంటీర్లు పేర్కొన్నారు. గురువారం 27 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను మండల పరిషత్ సూపరింటిండెంట్ గెలా రాజ్‌మనోహర్‌కు అందజేశారు. గోపాలపురం సచివాలయం పరిధిలోని 3, వాదాలకుంట 16, కరగపాడు 7, కొవ్వూరుపాడు ఒకటి వలంటీర్ తమ రాజీనామా పత్రాలను అందజేశారు. స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న మాపై టీడీపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని వలంటీర్లు తీవ్రంగా ఖండించారు.

నిడదవోలులో...

నిడదవోలు రూరల్: మండలంలోని తాళ్లపాలెం సచివాలయానికి చెందిన 11 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శి రంజిత్‌కుమార్‌కు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న తమపై తప్పుడు ప్రచారం చేయడంతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని నిబంధనలు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రజలకు సేవలు చేస్తున్న తమపై దుష్ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులకు గుణపాఠం చెబుతామన్నారు. నిడదవోలులో జి.శ్రీనివాస్‌నాయుడికి ఎమ్మెల్యేగా, వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా చేసుకుంటామని ప్రకటించారు.

విభజన హామీలు అమలు చేస్తాం

కొవ్వూరు: రాష్ట్ర విభజన హామీలు అమలు కావాలంటే రాష్ట్రంలోను, దేశంలోను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. కొవ్వూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏపీలో తొమ్మిది గ్యారంటీల హామీలతో కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికలకు వెళుతున్నామన్నారు. మరోసారి నరేంద్ర మోదీ అధికారంలోకి వస్తే దేశం తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. విభజన హామీలను బీజేపీ తుంగలో తొక్కిందన్నారు. ఏఐసీసీ ఏపీ పరిశీలకుడు మనోజ్ చౌహాన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కొవ్వూరు అభ్యర్థి అరిగెల అరుణకుమారి, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లా బేగ్, నిడదవోలు అభ్యర్థి పెద్దిరెడ్డి సుబ్బారావు, రాజమహేంద్రవరం అభ్యర్థి బోడా వెంకట్,చిన్నం మురళీకృష్ణ,పీసీసీ జనరల్ సెక్రటరీ ముళ్ళ మాధవ్, బొనిగే రాంబాబు, సాయన సుబ్బారావు, కొణిదెల శ్రీనివాస్, అందే నాగభూషణం, వీరంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం



చెక్కును అందజేస్తున్న సబి థామస్, రేజి

దేవరపల్లి: కృష్ణంపాలెంలోని డాక్టర్ బీర్ అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్ వృద్ధాశ్రమానికి యర్నగూడెం సెయింట్ జోసఫ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు రూ.54 వేలు ఆర్థికసాయం అందజేశారు. హైస్కూల్ యూకేజీ గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు కురుకూరు సెమినార్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ రేజి, స్కూలు కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ థామస్ స్నాతకోత్సవ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేకరించిన రూ.54 వేలను వృద్ధాశ్రమం నిర్వాహకురాలు జి.శ్యామలాదేవికి కరస్పాండెంట్ ఫాదర్ సబి థామస్ అందజేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రెవ. సిస్టర్ ఎల్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు

పెరవలి: భగవంతుడికి సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. కాకరపర్రు గ్రామంలో గురువారం సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులకు శ్రీనివాస్‌నాయుడు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి, ఉపసర్పంచ్ చర్ల శ్రీరామచంద్రమూర్తి, నాయకులు నామాన అంజి, కాపకాయల సురేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.